అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రభుత్వ ఖాళీ స్థలాల డిజిటలైజేషన్‌కు ఏర్పాట్లు

పైలట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి మండలం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల వివరాలను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ యాప్ లో అప్లోడ్ చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని ల్యాండ్ బ్యాంక్, ప్రభు త్వ భూముల కేటాయింపులు తదితర 20 అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ల్యాండ్ రికార్డ్ నిర్వహణలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమైనదని, అధికారులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ల్యాండ్ బ్యాంక్ మేనేజ్మెంట్ సిస్టంను అప్డేట్ చేసి వివరాలను డిజిటలైజేషన్ చేయాలని చెప్పారు. ప్రభుత్వం వివిధ శాఖలకు ఇచ్చిన భూముల్లో వినియోగంలో ఉన్నవి, వినియోగంలో లేనివి, ఖాళీగా ఉన్న వి ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో గుర్తించి ఆక్రమణల గురి కాకుండా ఉండేందుకు డిజిటలైజేషన్,అప్డేషన్ చేయాలన్నారు. 22న పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి మండలంలో చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జీ ముకుందరెడ్డి, డీఆర్ఓ ఈ వెంకటాచారి, ఆర్డీవో సాయిరాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ఏడీ శ్రీరాం, ఈడీఎం రజిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ఎక్స్‌ప్రెస్ రైల్లో 25 తులాల బంగారం చోరీ

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 11: గోదావరి ఎక్స్‌ప్రెస్ రైల్లో నగరానికి వస్తున్న ప్రయాణికురాలికి చెందిన నగలు, నగదు చోరీకి గురి కావడంతో బాధితురాలు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాగరత్నం కుమారి గృహిణి. ఈనెల 10వ తేదీన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి నగరానికి వస్తున్నది. మార్గమధ్యలో నాగరత్నం 25 తులాల బంగారు నగలు, 50 వేల నగదు ఉన్న తన హ్యాండ్ బ్యాగ్ తన బెర్త్ పై ఉంచి నిద్రపోయింది. శుక్రవారం తెల్లవారుజామున రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం నిత్రలేచి చూడగా.. హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న పర్సు కనిపించలేదు. దీంతో ఆమె సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లోన్లు ఇచ్చి సైబర్ మోసం

స్టాక్ ట్రేడింగ్‌లో బాధితులపై ఒత్తిడి

డబ్బులు లేకున్నా లోన్ వస్తుందంటూ ఆశ

ఉన్నది ఊడ్చేసేదాక వదలని నేరగాళ్లు

సిటీబ్యూరో, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): సైబర్ నేరాలలో బాధితులను మోసం నుంచి బయటకు వెళ్లకుండా నేరగాళ్లు లోన్ ఆఫ్షన్స్ కూడా ఇస్తూ మరింత మోసం చేస్తున్నారు. తన వద్ద డబ్బు లేదని, తనకు స్థోమత లేదంటూ బాధితులు చెబుతుంటే.. మీ ప్రొఫైల్ బా గుంది, మీకు ఈజీగా మీరు కొన్న షేర్లపై రుణాలొస్తాయి, ఇప్పుడైతే మీరు డబ్బు ఎలాగైనా పెట్టి షేర్స్ కొనం డి, 50 శాతం డిస్కౌంట్ ప్రైజ్‌కు వస్తున్నాయంటూ మభ్య పెడుతున్నారు. అప్పటికే కొంత డబ్బు పెట్టి మధ్యలో ఆగిపోయిన బాధితుడు మరికొంత పెట్టుబడి పెడితే మొ త్తానికి లోన్ వస్తుందనే ఆశతోనూ మరి కొన్ని అప్పులు తెచ్చి సైబర్‌నేరగాళ్ల ఖా తాల్లో పోసేస్తున్నారు. ఇలా ట్రేడింగ్ మోసాలలో రోజు రోజుకు కొత్త పంథాలో మోసాలు చేస్తూ సైబర్‌నేరగాళ్లు బాధితుల వద్ద ఉన్నదంతా ఊడ్చేస్తున్నారు.ఇలా రూ.5లక్షలు దాటాయంటే బాధితుడు తమ చేతుల్లోకి వచ్చేశాడనే భావనతో సైబర్‌నేరగాళ్లు ఈ లోన్ ఆఫర్స్ ఇస్తున్నారు. అయితేలోన్ ముందే ఇవ్వాలంటే అలా కుదరదంటూ పేచి పెడుతూ ప్రాసెసింగ్ కోసం సమయం పడుతుంది.. మీ ఖాతాలో డబ్బు డిపాజిట్ అవుతుంది.ఈ రోజు వచ్చిన షేర్ ప్రైజ్ మీకు మళ్లి రాదు, మీరు ఈ షేర్స్ కొంటారంటేనేలోన్ అప్రూవ్ అవుతుందంటూ నానా రకాలుగా బాధితుడిని మభ్య పెడుతుంటారు. షేర్స్‌పై నిజమైన కంపెనీలు కూడా కొన్నిసార్లు రుణాలు ఇస్తుంటాయి. సైబర్‌నేరగాళ్లు ఈ విష యం చెప్పే వరకు నిజమని కొందరు నమ్మేస్తున్నారు.

ట్రేడింగ్‌లోనే ఎక్కువ మోసాలు..!

సైబర్‌నేరాలలో ప్రస్తుతం ప్రధానంగా ట్రేడింగ్ మోసాలే మొదటి స్థానంలో ఉంటూ ప్రజలు ఎక్కువ శాతంలో నష్టపోతున్నారు. ట్రేడింగ్‌లో ఎక్కువ లాభాలొస్తాయని కొందరిలో అపోహాలు ఉం డటం, అత్యాశ కూడా దానికి తోడవ్వడంతో ట్రేడింగ్ మోసాలలో ఈజీగా బాధితులవుతున్నారు. ఎక్కువగా సోషల్‌మీడియాలో సైబర్‌నేరగాళ్లు ఇచ్చే ప్రకటనలు చూస్తూ అవి నిజమని నమ్ముతూ చాలా మంది సైబర్ నేరగాళ్లు వేసే వలలో చిక్కుకుంటున్నారు. కంపెనీ ఎవరిది, ఎక్కడి నుంచి ట్రేడింగ్ చేస్తున్నామని వెనుకా ముందు ఆలోచించకుండా సైబర్‌నేరగాళ్లు పంపించే లింక్‌లను క్లిక్ చేసి, ఆయా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు.ఇలా డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లను బ్యాకెండ్ నుంచి సైబర్‌నేరగాళ్లు ఆపరేట్ చేస్తుంటారు. కండ్ల ముం దు స్క్రీన్‌పై కోట్ల రూపాయలు చూపి స్తూ, అందిన కాడికి బాధితుల వద్ద నుం చి దోచేస్తున్నారు. గుర్తుతెలియని యాప్ లు, గుర్తుతెలియని వ్యక్తులు చెప్పే ట్రేడిం గ్ చిట్కాలు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్‌లలో చెప్పే విషయాలు, సోషల్ మీడి యా ప్రకటనలు నమ్మి మోసపోవద్దంటూ పోలీసులు సూచిస్తున్నారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాలలో హషీష్ ఆయిల్‌ను విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లను ఎస్ఓటీ మల్కాజిగిరి, భువనగిరి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. 80 లక్షల విలువైన నాలుగు కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, నర్సిపట్నం మండలానికి చెందిన పేట్ల శేఖర్ బీఎస్సీ కెమిస్ట్రీ చదివి ఖాళీగా ఉన్నాడు. అతనికి గంజా యి సరఫరా చేసే గంజా దుర్గా అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. గంజాయిని హైదరాబాద్‌తో పాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మంచి గిరాకీ ఉందని, అవసరమైన వారికి సరఫరా చేసి మంచి లాభాలు సంపాదించవచ్చని సూచించాడు. హైదరాబాద్ సమీపంలోని భువనగిరి వరకు హషీష్ ఆయిల్‌ను సరఫరా చేస్తే అక్కడి నుంచి ఈజీగా హైదరాబాద్‌కు తీసుకెళ్లవచ్చని సూచించాడు. దీంతో నాలుగు కిలోల హషీష్ ఆయిల్‌ను శేఖర్, అన్మి రెడ్డిలకు అం దజేశాడు. దీంతో ఆ డ్రగ తీసుకొని ఇద్దరు భువనగిరికి 11వ తేదీన రైల్లో వచ్చి, భువనగిరి ప్రాంతాలోని అనంతారం సర్వీస్ రోడ్డుపై తిరుగుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటీ మల్కాజిగి రి బృందం భువనగిరి పోలీసులతో కలిసి ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద లభించిన బ్యాగ్‌లో 4 కిలోల హషీష్ అయిల్ లభించడంతో ఇద్దరిని అరెస్ట్ చేశారు. 40 నుంచి 50 కిలోల గంజాయితో ఒక కిలో హషీష్ అయిల్‌ను తయారు చేస్తారని, సుమారు 200 కిలో గంజాయిని ఉపయోగించి నాలుగు కిలోల హషీష్ అయిల్‌ను డ్రగ్ స్మగ్లింగ్ ముఠా తయారు చేసిందని పోలీసులు వెల్లడించారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. 80 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. ఈ ము ఠాకు డ్రగ్స్ అందించిన సూత్రదారి గంజా దుర్గా కోసం గాలిస్తున్నామని సీపీ తెలిపారు. డ్రగ్స్ అమ్మేందుకు, కొనేందుకు ఎవరైనా ప్రయత్నిస్తున్నట్లు ప్రజల దృష్టికి వెస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. నిందితుల వద్ద నుంచి హషీష్ ఆయిల్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. భువనగిరి డీసీపీ ఆక్షంష్‌యాదవ్, మల్కాజిగిరి ఎస్ఓటీ డీసీపీ రమణారెడ్డి, అదనపు డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

డబ్బులు ఇవ్వకుంటే రోడ్డుకు ఈడుస్తా .. అంతు చూస్తా..

ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 11: నాకు రావాల్సిన డబ్బులు ఇవ్వకపోతే మీకు నరకం చూపిస్తా.. మిమ్మల్ని రోడ్డుకీడుస్తా.. స్వయంగా నా చేతులతో మిమ్మల్ని అంతం చేస్తా అంటూ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరించిన ఘటనలో నిందితుడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బంజారా హిల్స్ రోడ్ నంబర్ -12 ఎమ్మెల్యే కాలనీలో నివాసముంటున్న ఎమ్మెల్సీ విజయశాంతి, ఆమె భర్త శ్రీనివాస్ ప్రసాద్ లకు నాలుగేళ్ల నుంచి ఎం.చంద్ర కిరణ్ రెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఉన్నది. సోషల్ మీడియాలో ప్రమోషన్, కంటెంట్ తయారీ తదితర పనులు ఉచితంగా చేసి పెడుతామంటూ చంద్రకిరణ్ రెడ్డి చెప్పాడు. మీకు చేస్తున్న ప్రమోషన్ కార్యక్రమాలను ఉపయోగించుకుని వేరే కస్టమర్లను తయారు చేసుకుంటారంటూ పలుమార్లు చెప్పడంతో విజయశాంతి అంగీకరించారు. దీంతో చంద్రకిరణ్ రెడ్డి బీజేపీలో ఉన్నన్ని రోజులు సోషల్ మీడియా కంటెంట్ తయారుచేసి ఇచ్చారు. అయితే అతడి పనితీరు వల్ల పెద్దగా ఉపయోగం లేకపోవడంతో కొన్నేం డ్ల తర్వాత ఆపేశారు. కాగా బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత చంద్ర కిరణ్ రెడ్డి తనకు రావాల్సిన బకాయి ఇవ్వాలంటూ మెసేజ్ పెట్టారు. దీంతో షాక్ కు గురైన శ్రీనివాస్ ప్రసాద్ ఉచితంగా సేవ లు ఇస్తానని చెప్పి డబ్బులు అడగడం ఏం టి అని ప్రశ్నించారు. ఈ క్రమంలో 4రోజుల క్రితం మరో మెసేజ్‌పెట్టిన చంద్రకిరణ్ రెడ్డి తీవ్ర పదజాలంతో హెచ్చరికలు జారీ చేశాడు. తనకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించకపోతే.. 'మీరు నా శత్రువులుగా భావిస్తానని, మిమ్మల్ని రోడ్డు మీదకు లాగుతానని, మిమ్మల్ని అత్యంత క్రూరమైన పద్ధతులతో అంతు చూస్తానంటూ.. అని మెసేజ్‌లో పేర్కొన్నాడు. అతడి బెదిరింపులు తీవ్రస్థాయిలో ఉన్నాయని, రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్సీ విజయశాంతి భర్త శ్రీనివాస్ ప్రసాద్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోర్టు అనుమతి తీసుకున్న అనంతరం చంద్ర కిరణ్‌రెడ్డి మీద బీ వివిధ సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు.

పెట్టుబడి మోసం కేసులో నిందితుల అరెస్ట్

సిటీబ్యూరో, ఏప్రిల్11(నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసానికి పాల్పడిన రంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దర్జీ ఉమామహేశ్వర్ అనే వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి సెయింట్ లూయిస్ కంపెనీకి సంబంధించి ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురయ్యానంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. గత సంవత్సరం జూలైలో ఎంఐఏ డ్యూరాండ్ అని చెప్పుకునే వ్యక్తి తనకు వాట్సాప్‌లో ఓ మెసేజ్ పంపారని, అతడు తాను సెయింట్ లూయిస్ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, రోజువారీ అధికంగా రాబడి ఇస్తామంటూ హామీ ఇచ్చారని బాధితుడు తెలిపారు. ఒక వెబ్‌సైట్ ద్వారా క్రిస్టల్ ఉత్పత్తుల్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఇప్పిస్తామని ఒప్పించాడు. ఈమేరకు అతడు పంపిన నకిలీ లింక్ ద్వారా మొత్తం రూ.10,58,330 పెట్టుబడి పెట్టానని , కానీ తర్వాత వెబ్‌సైట్ బ్లాక్ చేశారని బాధితుడు పేర్కొన్నాడు. తాను మోసపోయానని గ్రహించి, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారని పోలీసులు తెలిపారు. బాధితుడు పెట్టుబడి పెట్టడానికి నకిలీ దరఖాస్తు లింక్‌ను పంపిన కేసులో ఉమామహేశ్వర్‌ను అరెస్ట్ చేశామని సైబర్ పోలీసులు తెలిపారు.

మరో కేసులో..

మరో కేసులో ఢిల్లీకి చెందిన నీరజ్ అనే నిందితుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌కు చెందిన 39ఏళ్ల వ్యక్తికి అతడి స్నేహితుడు కోస్టావెల్‌గ్రోన్ దరఖాస్తును పంపాడు. ఆ దరఖాస్తులో అతను డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అయ్యి డబ్బు సంపాదించడానికి పెట్టుబడి పెట్టాడు. మొదట్లో అతను దరఖాస్తులో ఇచ్చిన బ్యాంక్ ఖాతాల్లో చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టగా.. దానికి సైబర్ నిందితులు ప్రతి రోజూ కొంత లాభం చూపించారు. బాధితుడికి లాభాల మొత్తాన్ని అతని అప్లికేషన్ వాలెట్‌లోకి స్వీకరిస్తామని, వాటిని అతడి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలోకి తీసుకుని విత్ డ్రా చేసుకోవచ్చని చెప్పారు. ఇది నమ్మిన బాధితుడు మొత్తం రూ.6,16, 918 డిపాజిట్ చేశాడు. తర్వాత నేరగాళ్లు విత్ డ్రా చేసుకోకుండా ఆపేయడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈకేసులో ప్రధాన నిందితుడు నీరజ్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, అతడిపై దేశవ్యాప్తంగా 88 కేసులున్నాయని, తెలంగాణలో 7కేసుల్లో అతని ప్రమేయముందని పోలీసులు తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్‌చేయాలి

పరిపాలన భవనం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పలువురు వక్తులు డిమాండ్ చేశారు. వర్సిటీల కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ఆర్ట్స్‌కళాశాల నుంచి ఓయూ పరిపాలన భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ ధర్నా చేశారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ను కలిసి పరిపాలనాపరమైన పదవులకు రాజీనామాలు చేస్తూ లేఖలను అందజేశారు. కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం నాయకులు డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ తాళపల్లి వెంకటేశ్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ వెంకటేశ్, డాక్టర్ టి.తిరుపతి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ రామలింగం, డా. వెంకటేశ్వర్లు,డా.హరీశ్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్ నగర్,ఏప్రిల్11: ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ (ఏఐబీఇఏ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, ఎఫ్ ఐ బీ ఈయూ సెక్రటరీ జనరల్ ఇ. అరుణాచలం, అఖిల భారత బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి పి.వి. కృష్ణా రావు బ్యాంకు యాజమాన్యం ను డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 13న అన్ని జోనల్ కార్యాలయాల ముందు ధర్నా, ఈనెల 25న ఒక రోజు సమ్మె చేయాలని ఉద్యోగులకు వారు పిలుపునిచ్చారు. శుక్రవారం హిమాయత్ నగర్, లిబర్టీ ప్లాజాలోని ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్,జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎం.ఎస్.కుమార్, జాయింట్ జన రల్ సెక్రటరీ జి.నల్లప్పరెడ్డి, కన్వీనర్ జి. పద్మ పాల్గొన్నారు.

లిబర్టీ ప్లాజా వద్ద ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

చాదర్‌ఘాట్ సీఐ సస్పెన్షన్

చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ సీఐ రాజును సీపీ సీవీ ఆనంద్ సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఇటీవల ఒక బైక్ దొంగను అరెస్ట్ చేసి బైకును కోర్టుకు అప్పగించారు. పోలీస్ స్టేషన్‌లో ఉండాల్సిన బైక్ మాయమైంది. ఈ రోజు చార్మినార్ పోలీసులకు మరో కేసులో ఈ బైక్ దొరికింది. అవినీతి ఆరోపణలు, విధుల్లో నిర్లక్ష్యం కారణంగా సీఐని సస్పెండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు శుక్రవారం సీఐగా బ్రహ్మ మురళి చార్జ్ తీసుకున్నట్లు తెలిసింది.

ఆస్తికోసం సవతి కూతురి హత్య

మిస్టరీ ఛేదించిన మేడిపల్లి పోలీసులు

హత్యకు గురైన మహేశ్వరి(ఫైల్)

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

పీర్జాదిగూడ, ఏప్రిల్ 11:ఆస్తిని కాజేయాలని దుర్బుద్ధితో సవతి తల్లి పలువురితో కలిసి కూతురిని అమానుషంగా హత్య చేసి వాగులో పూడ్చిపెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. బోడుప్పల్ లక్ష్మీనగర్ కాలనీలో నివాసముంటున్న జాకోతు పీనా ఉస్మానియా యూనివర్సిటీలో లైబ్రరీ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. తన కూతురు మహేశ్వరి 26 నిమ్స్ లో కాంటాక్ట్ బేసిక్ లో స్టాఫ్‌నర్స్ గా పని చేస్తున్నది. పీనా మొదటి భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో లలితను మరో వివాహం చేసుకున్నాడు. వీరికి కూతురు ఉన్నది. మొదటి భార్య కూతురైన మహేశ్వరికి వివాహం జరిగిన తర్వాత కొన్నాళ్లకు వివిధ కారణాలతో విడాకులయ్యాయి. అయితే పీనా తన కూతురికి మళ్లీ వివాహం చేయాలని నిర్ణయించుకున్నాడు. స్థానికంగా ఉన్న రెండు ఇండ్లలో ఒకటి కూతురికి ఇచ్చి పెండ్లి చెయ్యాలని అనుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పినతల్లి లలిత తన కూతురికే ఆ రెండు ఇండ్లు ఉండాలనే దుర్బుద్ధితో మహేశ్వరిని అంతం చేయాలని పథకం పండింది. ఇందులో భాగంగా లలిత మేనబావైన సీఆర్‌పీఎఫ్‌లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న రవికి విషయం తెలిపింది. దీంతో కానిస్టేబుల్ తో కలిసి గత డిసెంబర్ 7వ తేదీన మహేశ్వరి ఇంటికి వచ్చారు. పీనా ఉద్యోగరీత్యా వెళ్లిన సమయాన్ని చూసి లలితతో కలిసి ఒంటరిగా ఉన్న మహేశ్వరి మేడకు వైరు తోపాటు చున్నీని బిగించి హత్య చేశారు. వెంటనే లలిత మేనబావైన రవి స్వగ్రామం సూర్యాపేట జిల్లా శాలిగౌరారం గ్రామానికి మహేశ్వరి శవాన్ని తీసుకెళ్లి మూసి సమీపంలో పూడ్చిపెట్టారు. అదే రోజు మహేశ్వరి తండ్రి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో తన కూతురు అదృశ్యమైనట్టు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న మేడిపల్లి పోలీసులు సుమారు నాలుగు నెలల తర్వాత కేసులు ఛేదించారు. నిందితులను శుక్రవారం సాయంత్రం అదుపులోకి తీసుకొని తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పెండ్లి పేరుతో లైంగిక దాడి.. కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 11: పెండ్లి చేసుకుంటానని నమ్మించి యువతి మీద పలుమార్లు లైంగికదాడి చేయడంతో పాటు గదిలో బంధించి తీవ్ర వేధింపులకు గురి చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన యువతి(23)ని శ్రీనగర్ కాలనీలోని బిల్వా సౌండ్స్ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న శేషు మోహన్ తురగ అనే వ్యక్తి ప్రేమ పేరుతో లోబర్చుకున్నాడు. పెండ్లి చేసుకుంటా అని నమ్మించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇటీవల పెండ్లి గురించి మాట్లాడగా.. పెద్దల్ని ఒప్పించి చేసుకుందాం అని నిర్ణయించుకున్నారు. అయితే యువతి కుటుంబ సభ్యులు పెండ్లికి అంగీకరించకపోవడంతోపాటు ఆమె ఇంట్లోంచి పంపించేశారు. తనను పెండ్లి చేసుకోవాలని, వేరే మార్గం లేదంటూ యువతి ఒత్తిడి చేసింది. దీంతో ఇద్దరి జాతకాలు కలవడం లేదని పెండ్లి చేసుకునేది లేదంటూ శేషుమోహన్ తేల్చి చెప్పాడు. ఈనెల 4న శ్రీనగర్ కాలనీలో బిల్వ సౌండ్ ల్యాబ్స్‌కు తీసుకువచ్చిన శేషుమోహన్ ఆమెను గదిలో పెట్టి దాడి చేశాడు. పెండ్లి గురించి మర్చిపోవాలని బెదిరింపులకు పాల్పడ్డాడు.బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడు శేషుమోహన్ మీద బీఎన్ ఎస్ 69 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో వెల్డర్ మృతి

వీరాచారి (ఫైల్)

ఘట్ కేసర్, ఏప్రిల్ 11: ఓ కార్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వెల్డర్ మృతి చెందిన సంఘటన ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి హెచ్‌పీ సీ ఎల్ కంపెనీ సమీపంలో శుక్రవారం జరిగింది.ఘట్కేసర్ అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన ప్రకారం..అవుషాపూర్ గ్రామానికి చెందిన బావసామల వీరాచారి(45) వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. శుక్రవారం ఉదయం తన బైక్ పై ఘట్ కేసర్ కు వచ్చి తిరిగి అవుషాపూర్ కు వెళ్తున్నాడు. మార్గమధ్యలో హెచ్‌పీసీఎల్ కంపెనీ దగ్గరికి చేరుకుంటున్న సమయంలో కారు డ్రైవర్ ఆపి ఎటువంటి సిగ్నల్ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక్కసారిగా కారు డోర్ తెరిచాడు. దీంతో అదే మార్గంలో వెళ్తున్న వీరాచారి బైక్ కారు డోర్ కు ఢీకొని కిందపడగా.. తల, చేతులు, ఎడమ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం విజయపురి కాలనీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సను అందిస్తుండగానే మృతి చెందాడు. కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమా దం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యా దు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కొండాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ

సిటీబ్యూరో, ఏప్రిల్11(నమస్తే తెలంగాణ): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-15 కొండాపూర్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ శుక్రవారం పర్యటించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి? ఎన్ని డెలివరీ చేస్తున్నారనే అంశాలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జీఎం బ్రిజేష్ డీజీఎం పాల్గొన్నారు.

తాను మరణిస్తూ.. ముగ్గురికి జీవనదానం

రాజయ్య (ఫైల్)

ఖైరతాబాద్, ఏప్రిల్ 11 : తాను మరణించినా ముగ్గురికి జీవనదానం చేశాడు వరంగల్ జిల్లా చెల్పూరు మండలం కుందాయపల్లి గ్రామానికి చెందిన గాదం రాజయ్య. జీవన్‌దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... టీఎస్ జెన్‌కో ఆర్టిజన్ గ్రేడ్ -4 ఉద్యోగ